





సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 30 జూలై 2025 పేజీలు : 10


# అత్తను హత్య చేసిన అల్లుళ్ల అరెస్ట్

మద్దూరు మండలంలోని బంజర గ్రామంలో సోమవారం జరిగిన వజ్రమ్మ హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు హుస్నాబాద్ ఏసిపి సదానందం వెల్లడించారు. ఏసిపి సదానందం తెలిపిన వివరాల ప్రకారం.. సొంత అల్లుడు జక్కుల మహేష్ తన అత్త వజ్రమ్మ తన భార్య భవానితో కాపురం చేయనివ్వడం లేదని తన భార్య కాపురం చేయకుండా అత్త చెప్పే మాటలతో భార్య కాపురానికి రావడం లేదని అనుమానంతో జక్కుల మహేష్, అతని తమ్ముడు జక్కుల హరీష్, ఎట్లయినా అత్తను చంపితే కాపురం మంచిగా చేసుకోవచ్చని నిర్ణయించుకుని ఇద్దరు కలసి కమ్మకత్తి తీసుకొని తన అత్త గ్రామమైన బంజరు గ్రామానికి వెళ్లి అత్తతో మాట్లాడుతున్నట్టు మాట్లాడినట్లు నమ్మించి కత్తితో దాడిచేసి నరుకగా బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే వజ్రమ్మ మృతిచెందింది.

# జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచ్చేందర్ అమెరికా పర్యటన.



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మార్డి గ్రామానికి చెందిన జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ ఇటీవల అమెరికాలోని న్యూయార్క్, న్యూజెర్సీ ప్రాంతాల్లో పర్యటిస్తూ భారతాభివృద్ధి, తెలంగాణ భవిష్యత్, యువత పాత్ర, ప్రపంచ రాజకీయాలు, వాణిజ్య మార్గాలు వంటి అనేక అంశాలపై ప్రముఖులతో విలువైన మేధోమథనం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాఫీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్ సందర్భాల్లో జరిగిన ఈ ఆత్మీయ సమావేశాల్లో భారతీయ సంతతికి చెందిన వివిధ రంగాల్లో ప్రఖ్యాతి గాంచిన మహోన్నత వ్యక్తులు పాల్గొన్నారు.



# జోరుగా వరి నాట్లు

వరి సాగు పై ఆశలు.. వారం రోజులుగా విస్తారంగా వర్షాలు

పొలం దున్ని వరి నాట్లు వేస్తున్న రైతులు

ఆగస్టు నెలలో కూడా నాటు వేయోచ్చు అంటున్న వ్యవసాయ అధికారులు

ముమ్మరంగా ఖరీఫ్ పనులు .. లక్ష్యానికి చేరువలో పత్తి పంట సాగు

లక్ష్యం కంటే ఎక్కువగా మొక్కజొన్న సాగు

వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురవడం వల్ల జిల్లాలో వరి నాట్లు ఊపందుకున్నాయి. గత నెలలో వర్షాలు లేకపోవడంతో రైతులు వరి నాటు కోసం తూకం పోసి వరి వేయాలా వద్దా అనే అయోమయంతో ఆకాశం వైపు చినుకు కోసం ఎదురుచూసారు. ఈ నేపథ్యంలో వరుణుడు కరుణించడంతో రైతులు తమ పొలాలను దున్ని వరి సాగుకు సిద్ధం చేశారు. బోరు బావుల రైతులు వరి సాగు పనులు ముమ్మరంగా సాగుతుండగా, ఆయకట్టు రైతులు మాత్రం వరి సాగు పనులు కొంత ఆలస్యం అవుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు భారీ వర్షాలు లేకపోవడంతో గ్రామాల్లో చెరువు కుంటలోకి నీరు రాలేదు. కొద్దిపాటి వర్షం నీరు రావడం వల్ల రైతులు వరి సాగుపై ఆశలు పెంచుకుని ఆయకట్టు రైతులు భూములను వరి నాటుకు సిద్ధం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాలో ఇప్పటి వరకు లక్ష ఆరవై వేలకు పైగా వరి సాగు అయిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రస్తుతం వర్షాలకు యాభై శాతం వరి సాగు అయిందని, ఆగష్టులో మరింత సాగు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న పంటలకు జీవం....వారం రోజులుగా వర్షాలు కురవడం వల్ల పత్తి, మొక్కజొన్న పంటలకు జీవం పోసి నట్లు అయింది. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో సుమారు రెండు లక్షల వరకు పత్తి సాగు అయింది. మొక్కజొన్న డెబ్బై వేల ఎకరాలలో సాగు అయింది. జూన్, జులై రెండు వారాలు దాటిన వర్షాలు లేకపోవడంతో పత్తి, మొక్కజొన్న పంటలు ఆరిపోయే దశకు చేరుకున్నాయి.

# అత్తను హత్య చేసిన అల్లుళ్ల అరెస్ట్

- క్షణికావేశంలో దాడులు చేయడం సరికాదు.
- హుస్నాబాద్ ఏసిపి సదానందం

**చేర్యాల (మద్దూరు) జూలై29 (ప్రజాజ్యోతి):** మద్దూరు మండలంలోని బంజర గ్రామంలో సోమవారం జరిగిన వజ్రమ్మ హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు హుస్నాబాద్ ఏసిపి సదానందం వెల్లడించారు.ఏసిపి సదానందం తెలిపిన వివరాల ప్రకారం.. సొంత అల్లుడు జక్కుల మహేష్ తన అత్త వజ్రమ్మ తన భార్య భవానితో కాపురం చేయనివ్వడం లేదని తన భార్య కాపురం చేయకుండా అత్త చెప్పే మాటలతో భార్య కాపురానికి రావడం లేదని అనుమానంతో జక్కుల మహేష్, అతని తమ్ముడు జక్కుల హరీష్, ఎట్లయినా అత్తను చంపితే కాపురం మంచిగా చేసుకోవచ్చని నిర్ణయించుకుని ఇద్దరు కలసి కమ్మకత్తి తీసుకొని తన అత్త గ్రామమైన బంజరు గ్రామానికి వెళ్లి అత్తతో మాట్లాడుతున్నట్టు మాట్లాడినట్లు నమ్మించి జక్కుల మహేష్ కత్తితో దాడిచేసి నరుకగా బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే వజ్రమ్మ మృతిచెందింది. కేసు నమోదు చేసిన మద్దూర్ పోలీసులు, చేర్యాల సీఐ శ్రీను,మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించి హత్యకు ఉపయోగించిన కమ్మ కత్తిని మరియు మోటార్



సైకిల్ ను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు. కుటుంబాలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వాలని కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. క్షణికావేశంలో దాడులు చేయడం చంపడం మంచి పద్ధతి కాదని సూచించారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన బేగంపేట విద్యార్థులు

**రాయపోల్ జూలై 29 ప్రజా జ్యోతి** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని బేగంపేట ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు యం. హర్షవర్ధన్, పి. కార్తీక, యం. చైతన్య లు గైడ్ టీచర్ కె. భాస్కర్ రెడ్డి మార్గదర్శకత్వంలో "స్మార్ట్ వాకింగ్ స్టిక్"ను తయారు చేయడం జరిగింది. స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ -2025 లో భాగంగా గత డిసెంబర్ 2024 లో జాతీయ స్థాయిలో లక్షా ఐదు వేల వైజ్ఞానిక ప్రాజెక్టులు ఆన్ లైన్ లో ప్రదర్శింపబడ్డాయి. వివిధ దశలలో వాటిలో అత్యుత్తమమైన 27 ఆవిష్కరణలను ప్రకటించగా వాటిలో సిద్దిపేట జిల్లా నుండి బేగంపేట పాఠశాల విద్యార్థుల ఆవిష్కరణ ఎన్నికైంది. ఈ 27 ఆవిష్కరణలను 28 నుంచి 31 వరకు న్యూ ఢిల్లీ లోని గాల్గోటియాస్ యూనివర్సిటీ లో ప్రదర్శిస్తున్నారు. 29 న నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 5 వ వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీ లోని భారత్ మండపం లో




బాల ఇన్నోవేటర్ లను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను, గైడ్ టీచర్ భాస్కర్ రెడ్డి లను అభినందించారు.

# అంగన్‌వాడీ కేంద్ర మార్పుతో ఇబ్బందులు..

తక్షణ పరిష్కారం కోరుతున్న ఎస్సీ కాలనీ వాసులు


-ప్రజావాణిలో మాతాశిశు సంక్షేమ శాఖ అధికారులకు ఫిర్యాదు

**కోహెడ, జూలై 29 (ప్రజా జ్యోతి)** శ్రీరాములపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గతంలో అంబేద్కర్ భవనంలో నడిపిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, ఇటీవల వివిధ కారణాల వల్ల 1 కిలోమీటరు దూరంలోకి మార్చిన విషయం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ మార్పు కారణంగా, "ఆయా" లేకపోవడం, చిన్నపిల్లలకు 'కాల కృత్యాలకు' ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ విషయంపై ప్రజావాణి ద్వారా మాతాశిశు సంక్షేమ శాఖ సిద్దిపేట అధికారులకు ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ భవనంలో మళ్లీ అంగన్‌వాడీ కేంద్రాన్ని కొనసాగించాలని సంబంధిత సూపర్వైజర్‌ను కోరినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అలాగే మంజూరైన అంగన్‌వాడీ కేంద్ర భవనానికి అవసరమైన స్థలాన్ని తాము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఎస్సీ కాలనీ వాసులు స్పష్టం చేశారు."పిల్లల ఆరోగ్యం, తల్లుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని వెంటనే ఆయాను నియమించాలని, పాత భవనంలోనే కేంద్రాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని" వారు అధికారులను ఎస్సీ కాలనీ



వాసులు కోరారు.

## ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపా రాణి



**రాయపోల్ జులై 29 ప్రజా జ్యోతి. రైతులకు ఉపయోగపడే** ఎరువులు. విత్తనాలు. పురుగు మందులు ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూపారాణి హెచ్చరించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని అగ్రోస్. కేంద్రాలు. ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే అంకిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రాజ రాజేశ్వర ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు శ్రీ యాదాద్రి ట్రేడర్స్ మరియు మహిళ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ. అనాజిపుర్ లోని షాపులను తనికి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ షాపు లోని యూరియా నిల్వలను మరియు కొనుగోలు పక్రియను, యూరియా స్టాక్ వివరాలను పరిచీలించారు అదే విధంగా బిల్లు బుక్, స్టాక్ రిజిస్టర్ లను , ధరల పట్టికలను పరిశీలించారు , ప్రతి రైతుకు అన్ని వివరాలతో కూడిన బిల్లును ఖచ్చితంగా ఇవ్వాలి అని ఫర్టిలైజర్ వ్యాపారులకు ఆదేశించారు. అదే విధంగా ఎరువులు పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మిన ఎరువుల మరియు పురుగు మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని హెచ్చరించారు. యూరియాను బ్లాక్ మార్కెట్ లో అమ్మిన , అధిక ధరలకు అమ్మిన ఎరువుల చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని డీలర్స్ నీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తో పాటు మండల వ్యవసాయ అధికారి ఆర్ నరేష్ పాల్గొన్నారు.


## రాజకీయ విలువలను బిఆర్ఎస్ పార్టీ దిగజార్చుతుంది

**షాద్ నగర్ :** బీజేపీ వంకర టింకర సమాధానాలు మానేసి బిసి బిల్లు ప్రవేశపెట్టాలి.పార్టీ మెప్పు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ని వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గు చేటని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ... మంచి సంస్కృతి కి, విలువలకు, పోరాటానికి నిలయమైన తెలంగాణ గడ్డ అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది మీ లాంటి వారి రౌడీ ఇజం చూడటానికి కాదన్నారు. బిఆర్ఎస్ అధికారం కోసం చేసే ఆకృత్యాలు ప్రజలకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుం దన్నారు. తెలంగాణ వచ్చింది ఒక్క పార్టీ వల్లనో కాదన్నారు. ఎందరో బలిధానాల ఫలితమే తెలంగాణ అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు చేసే ఆకృత్యలపై న్యాయపరంగా పోరాడతామన్నారు. బిసి కల కోసం 42% రిజర్వేషన్ పట్టుబట్టి ముఖ్యమంత్రి పోరాడుతున్నారు. బిల్లు చెయ్యాల్సిన బీజేపీ పార్టీ వంకరటింకార సమాదానలు చెబుతుందన్నారు. చేతనైతే పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు.

# జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచ్చేందర్ అమెరికా పర్యటన.

**న్యూయార్క్, న్యూజెర్సీలో ప్రముఖులతో స్ఫూర్తిదాయక సంభాషణలు**

**అభివృద్ధి మార్గాలపై మేధోమథనం**



**కల్హే ర్ 29.జూలై.ట ప్రజా జ్యోతి ః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మార్డి గ్రామానికి చెందిన జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జుపు మచ్చేందర్ ఇటీవల అమెరికాలోని న్యూయార్క్, న్యూజెర్సీ ప్రాంతాల్లో పర్యటిస్తూ భారతాభివృద్ధి, తెలంగాణ భవిష్యత్, యువత పాత్ర, ప్రపంచ రాజకీయాలు, వాణిజ్య మార్గాలు వంటి అనేక అంశాలపై ప్రముఖులతో విలువైన మేధోమథనం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాఫీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్ సందర్భాల్లో జరిగిన ఈ ఆత్మీయ సమావేశాల్లో భారతీయ సంతతికి చెందిన వివిధ రంగాల్లో ప్రఖ్యాతి గాంచిన మహోన్నత వ్యక్తులు పాల్గొన్నారు. వారి అనుభవాలు, ఆలోచనలు నాకు మరింత ఉత్తేజాన్ని, దిశానిర్దేశాన్ని ఇచ్చాయన్నారు. ఈ నాయకులు నా మార్గదర్శకులు, వారి మాటలు, విజ్ఞానం నాకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చాయి. భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కారానికి, యువతకు మార్గదర్శకతగా ఉండేందుకు వీరి స్ఫూర్తిని తోడుగా తీసుకుంటూ, జీఎంఆర్ ఫౌండేషన్ తరఫున మానవతా విలువలు, గ్రామీణాభివృద్ధి, నాయకత్వ వికాసం కోసం కొనసాగుతున్న నా సేవలు ప్రేరణాత్మకంగా నిలుస్తున్నాయన్నారు. పాల్గొన్న ప్రముఖులు లతో చర్చించిన అంశాలు: వేనుగోపాల్ చెపూర్ ఐక్యరాజ్య సమితి (యుఎన్ ఎఫ్ఏఓ / ఒడీపి) మేనేజ్‌మెంట్ సలహాదారులతో న్యూయార్క్‌లోని ఓ దేవస్థానంలో ప్రత్యేక పూజ అనంతరం, భారత్ ఆత్మనిర్భరతపై విశ్లేషణాత్మక చర్చ. రఘు శర్మ శంకరమంచి , సాయి దత్తా పీఠం మరియు శ్రీ శివ విష్ణు ఆలయం చైర్మన్, మతసాంప్రదాయ ప్రాముఖ్యతతో పాటు సమాజ సేవపై దృష్టిపై చర్చ. తడకమల్ల ప్రవీణ్ కుమార్ సీఈఓ, ఐటీ అమెరికా ఇంచార్జి, అమెరికా టెక్ రంగాల్లో ప్రవేశించే తెలంగాణ యువతకు అవకాశాలపై ఇంట్లో కాఫీ సమావేశంలో విశ్లేషణ చర్చ. జాజుల సురేందర్ మాజీ ఎమ్మెల్యేతో అభివృద్ధికి ఓటు విలువ, గ్రామీణ పునర్నిర్మాణ మార్గాలపై చర్చ. రావు తుమ్మల టీపీ రావు దంకిన్ మరియు బర్గర్ కింగ్ ఫ్రాంచైజీ అధినేతతో గ్రామాల ఆర్థిక మూలధన అవసరాలపై భోజన సమయంలో చర్చ. కల్యాణ్ విజయ్ సీఈఓ లర్నాన్ కార్పొరేషన్ తో యువతకు గ్లోబల్ పారిశ్రామిక శిక్షణ అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై విశ్లేషణ చర్చ. సీఏ విజయ్ కళిమిచెర్ల ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఫోరం అధ్యక్షుడితో ప్రభుత్వ ఖర్చుల పారదర్శకత, ఆర్థిక నియంత్రణలపై చర్చ జరిగిందన్నారు.

# ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ బాధ్యత వైద్యాధికారులు సిబ్బందిదే

**పో తం శెట్టిపల్లి సబ్ స్టేషన్ ద్వారా నిరంతరాయ విద్యుత్**

**మండలంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్**



**కొల్చారం( ప్రజాజ్యోతి),29 జూలై :** ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది దేనని పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ ద్వారా నిరంతరాయ విద్యుత్ అందుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. మంగళవారం కుల్చారం మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా కుల్చారం పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ , ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీబీపీ, షుగర్, రక్తపోటు తదితర వ్యాధుల నిర్ధారణ కోసం సగటున ప్రతిరోజు ఎన్ని రక్తపరీకలు జరుపుతున్నారు, వాటి ఫలితాలను ఎలా తెలియజేస్తున్నారని ప్రశ్నించారు. రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వ బడులు, వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో పిల్లల రక్త నమూనాలను సైతం సేకరించాలని, పీ.హెచ్.సీలలో పరీక్షలు జరిపి వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పాముకాటు మందు, ఇతర అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల న్నారు. అనంతరం కలెక్టర్ పోతం శెట్టిపల్లి సబ్ స్టేషన్ ను పరిశీలించి సబ్స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా విధానాన్ని సంబంధిత అధికారుల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరాయ విద్యుత్ అందించడానికి పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టలో పాలు పోసి.. పూజలు చేసి



**జగదేవపూర్: జూలై 29(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం అన్ని గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయమే మహిళలు ఇళ్లను శుభ్రపరచుకొని తలస్నానం చేసుకొని గ్రామాల్లో దగ్గరున్న నాగులమ్మ ఆలయాలకు, పుట్టల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు ప్రసాదం వేసి మొక్కులు తీర్చుకున్నారు. పాడిపంటలు పండి ప్రజలు సుఖసంతోషాలుగా ఉండాలని నాగదేవతను కోరుకున్నట్లు భక్తులు పేర్కొన్నారు.

## వైభవం గా నాగ పంచమి వేడుకలు

**కొల్చారం(ప్రజా జ్యోతి)** అనతి కాలం నుండి హిందూ



వాఙ్మయంలో పురాణ ఇతిహాసాలలో అన్ని జంతు జాతులకన్నా నాగపాము కి ప్రత్యేక స్థానం ఉంది.మహిమలకు జానపద కథలకు నాగసర్పం లేని సన్నివేశాలు అసలే ఉండవు ప్రాముఖ్యత అపురూపత మై మాన్విత దృశ్యరూపాలకు నాగసర్పం ఉండాలిలేకుంటే ఆ పురాణ ఇతిహాసాలు జానపదాలు శూన్యం. పవిత్ర నాగుల పంచమి పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రం లోని పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ, పార్శ్వనాథ ఆలయాల లోని నాగుల పుట్టలు వద్ద మహిళా భక్తులు నాగదేవతకు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. నాగుల పంచమి రోజు గరుడ నాగ పంచమి సందర్భంగా నాగదేవతకు వివాహం కాని వారు, సంతానం లేని వారు, కాలసర్ప దోషం ఉన్నవారు, సర్ప స్వప్న దోషములు కలిగిన వారు నాగ దోషమున్న వారు నాగపూజ నిర్వహిస్తే భక్తుల ప్రగాఢ విశ్వాసం.పూజలో మహిళలు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇండ్ల పర్యవేక్షణ.. ఎంపీడీవో రమేష్ బాబు



**కల్హే ర్ 29.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం రాపర్తి గ్రామంలో ఇంద్రమ్మ ఇందులు. పి. ఎం. ఏ. వై. యాప్ పురోగతిని సందర్శించారు సకాలంలో సరైన సమయంలో అందరికీ ఇంటి నిర్మాణం యొక్క బిల్లులో చెల్లించడం జరుగుతుందని. పరిసరాల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని చెట్లను కచ్చితంగా పెంచడం నేర్చుకోవాలని. ప్రకృతి వనాలను కాపాడాలని రాబోయే తరాలకు మంచి ఆక్సిజన్ అందించాలంటే మనం ఒక నిర్ణయంతో మన చుట్టూ చెట్లను పెంచాలని ఇంటి నిర్మాణం చేయబడుతున్న వారికి తెలిపారు. పంచాయితీ కార్యదర్శి ఇంద్రమ్మ ఇండ్లు బెనిఫిచర్లు మరియు

## నాగుల పంచమి చిత్రం వేసిన రామకోటి రామరాజు

**అవాలతో శివలింగం, నాగదేవతల అపురూప చిత్రాలు**

**పండుగ పర్వదినాలలో ప్రత్యేక చిత్రాలను ఆవిష్కరిస్తున్న రామకోటి సంస్థ**



**గజ్వేల్ ప్రజాజ్యోతి జూలై 29:** హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతన ఆలోచనతో శివ లింగం, నాగ దేవత చిత్రాలను అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రాన్ని రూపొందించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతు భక్తిశ్రద్దలతో మహిళలు ఉదయమే గుడికి వెళ్లి నాగదేవతకు పాలు పోసి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. శ్రావణమాసం ఆధ్యాత్మికతకు నిలయం అన్నారు. శ్రావణమాసం అంతా కూడా భగవన్నామ స్మరణలో గడపాలన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించని మండల వైద్యాధికారి.

**కొండాపూర్** ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం ఓవైపు సిజనల్ వ్యాధులపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా కలెక్టర్లను ఆదేశించి అతి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు చేయాల్సి ఉండగా మండలంలోని గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర వ్యాధులతో రోగులు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి క్యూ కట్టి రోగాన్ని బట్టి దాదాపు 5000 రూపాయల నుండి లక్ష రూపాయల వరకు ప్రైవేట్ హాస్పిటల్లో ఖర్చు పెట్టుకుంటున్నారు. గ్రామాలలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా కొండాపూర్ మండల వైద్యాధికారి మాత్రం మండలంలోని గ్రామాల ప్రజలు రోగాలతో బాధపడుతున్న సీజనల్ వ్యాధుల పట్ల కనీసం అవగాహన కల్పించకుండా నిర్లక్ష్యంగా ఉన్న కొండాపూర్ మండలం వైద్య అధికారిపై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండలంలోని గ్రామాల రోగులు ఆరోపిస్తున్నారు.




# భక్తిశ్రద్ధలతో నాగ పంచమి వేడుకలు నిర్వహించిన మహిళలు.. నాగదేవతకు ప్రత్యేక పూజ అభిషేకాలు.

**కల్హే ర్. 29.జూలై (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని ఊరు వాడపల్లి తేడా లేకుండా ప్రతి గ్రామంలో నాగుల చవితిని నాగుల పంచమి రకరకాల పేర్లతో నిర్వహించడం జరుగుతుంది సాంప్రదాయ గరుడ పురాణాల ప్రకారం ఇతిహాసాలలో అన్ని జంతు జాతులకన్నా నాగుపాము కి ప్రత్యేక స్థానం ఉంది.మహిమలకు జానపద కథలకు నాగసర్పం లేని సన్నివేశాలు అసలే ఉండవు ప్రాముఖ్యత అపురూపత మై మాన్విత దృశ్యరూపాలకు నాగసర్పం ఉండాలిలేకుంటే ఆ పురాణ ఇతిహాసాలు జానపదాలు శూన్యం. పవిత్ర నాగుల పంచమి పురస్కరించుకొని మండల కేంద్రం లోని , రేణుకా ఎల్లమ్మ, లోని నాగుల పుట్టలు వద్ద మహిళా భక్తులు నాగదేవతకు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. నాగుల పంచమి రోజు గరుడ నాగ పంచమి సందర్భంగా నాగదేవతకు వివాహం కాని వారు, సంతానం లేని వారు, కాలసర్ప దోషం ఉన్నవారు, సర్ప స్వప్న దోషములు కలిగిన వారు నాగ దోషమున్న వారు నాగపూజ నిర్వహిస్తే భక్తుల ప్రగాఢ



విశ్వాసం.పూజలో మహిళలు నిర్వహించడం చిన్నపిల్లలు పెద్దలు తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో నాగపంచమిని నిర్వహించడం సంతోషదాయకమని మహిళలు చెప్పారు .

# రేపు స్పాట్ కౌన్సిలింగ్

**ప్రిన్సిపాల్ సత్యకుమారి**



కొల్చారం (ప్రజాజ్యోతి ) జిల్లా లోని మండల కేంద్రం కొల్చారం లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2025 –26 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరానికి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని ప్రిన్సిపాల్ సత్య కుమారి ప్రకటన లో తెలిపారు.. ఈ నెల 31 న గురువారం ఉదయం 9:00 గం?ల నుండి మధ్యాహ్నం 1:00 గంటల లోపు మాత్రమే వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు.కౌన్సిలింగ్ మధ్యాహ్నం 2:00 గం?ల నుండి ప్రారంభమవుతుందన్నారు. ఎంపిక విధానం మెరిట్ మరియు రిజర్వేషన్ ఆధారంగా ఖాళీలు భర్తీ చేయబడునని తెలిపారు. ఎంపిక ప్రమాణాలు -1) విద్యార్థి మార్చి- 2025లో ఎస్ఎస్సి/సీబిఎస్సీ/ఐసీఎస్ ఈ నుండి (తెలుగు లేదా (ఆంగ్ల మాధ్యమం) ఒకేసారి పాసై ఉండాలన్నారు. 2) కొల్చారం నుదు ఎంపీసీ మరియు బీపీసీ గ్రూప్స్ నందు ఖాళీలు గలవు. కావున తమరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల కోల్చారం వద్దకు వచ్చి ధరఖాస్తు చేసుకోగలరని పేర్కొన్నారు. 3) 2024 సం?లో మీ సేవా ద్వారా పొందిన జాతి, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. 4)ఆదాయ గ్రామీణ ప్రాంతం 1,50 వేల లోపు ఉండాలన్నారు.తప్పనిసరిగా తీసుకురావాల్సినవి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మూడు జిరాక్స్ సెట్లు.మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,వివరాలకు మీ సమీపంలోని కొల్చారం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించవచ్చునని తెలిపారు.

# ఇంద్రమ్మ ఇండ్ల పర్యవేక్షణ.. ఎంపీడీవో రమేష్ బాబు



**కల్హే ర్ 29.జూలై. ప్రజా జ్యోతి .** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం రాపర్తి గ్రామంలో ఇంద్రమ్మ ఇందులు. పి. ఎం. ఏ. వై. యాప్ పురోగతిని సందర్శించారు సకాలంలో సరైన సమయంలో అందరికీ ఇంటి నిర్మాణం యొక్క బిల్లులో చెల్లించడం జరుగుతుందని. పరిసరాల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని చెట్లను కచ్చితంగా పెంచడం నేర్చుకోవాలని. ప్రకృతి వనాలను కాపాడాలని రాబోయే తరాలకు మంచి ఆక్సిజన్ అందించాలంటే మనం ఒక నిర్ణయంతో మన చుట్టూ చెట్లను పెంచాలని ఇంటి నిర్మాణం చేయబడుతున్న వారికి తెలిపారు. పంచాయితీ కార్యదర్శి ఇంద్రమ్మ ఇండ్లు బెనిఫిచర్లు మరియు

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

**ఆహార భద్రత కార్డులను లబ్ధిదారులకు పంపిణీ .చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**నర్సాపూర్ శాసన సభ్యులు సునీత లక్ష్మారెడ్డి**



**చిలిపి చెడ్ మెదక్, (ప్రజాజ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం చిలిపిచెడు మండలం శీలపల్లి రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తహసిల్దార్ సంబంధిత అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారం దరికి రేషన్ కార్డులు ఇచ్చే వరకు ఇది కొనసాగుతుందని తెలిపారు..సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృడ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఎవరైనా చనిపోయిన లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రేషన్ కార్డుల వల్ల అన్ని సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని, అంతేగాక సన్నబియ్యం పొందుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని, ప్రభుత్వాలు అందించే పథకాలు లబ్ది దారులకు చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చింది

**10 ఏళ్ళ నుండి**

**18 వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయి**

**జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కితాబ్**

**రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి**


మెదక్ (ప్రజాజ్యోతి),29 జూలై : మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయం రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కితాబిచ్చారు.ప్రజలకు పారదర్శకత జవాబుదారీ తనం తో కూడిన చట్టంలో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలన్నారు.పౌర సమాచార అధికారుల అవగాహన సదస్సులో రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు.మంగళవారం మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలు చేయు విధి విధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు.మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఇతర కమిషనర్లు, పీవీ శ్రీనివాస్ , బోరెడ్డి ,అయోధ్య రెడ్డి, మోసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, దేశాల భూపాల్ రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల బొకేతో స్వాగతం పలికారు,అనంతరం చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని దమొక్కలు నాటారు. తదుపరి ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సుకు ఇతర కమిషనర్లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు. మెదక్ జిల్లాలో ఆర్టిఐ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు నిధుల వినియోగం అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు.సెక్షన్లు, సబ్ సెక్షన్లపై క్షుణ్ణంగా చదివి పౌర సమాచార అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన ఉందన్నారు.రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ అమలులోఉందన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టి.ఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించిన ప్పుడు మాత్రమే జవాబుదారి తనం పారదర్శకత సార్థకత స్థాయికి వెళ్తాయని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో



ఉంచకపో వడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్లో ఉన్నాయ ని తెలిపారు ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిటిజన్ షాట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నా రు.సహేతుక కారణాలు చూపించకుండా ఆర్టిఐ అక్ట్ దరఖాస్తులను తిరస్కరించ కూడదని చెప్పారు.సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అందరూ బాధ్యతగా తీసుకొని వీలైనంత తొందరగా సమాచారం ప్రజలకు అందించాలన్నారు. రాబోవు ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తులు ద్వారా ముందుకు వెళ్ళబోతు న్నామని చెప్పారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులకు పూర్తిగా పరిష్కరించి జీరో కేసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 11 జిల్లాలను ఎంపిక చేసుకుని సమాచార హక్కు చట్టం ద్వారా పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించి చట్టంలోని సెక్షన్లు, పూర్తిగా వివరిస్తున్నా మన్నారు ద్వారా కేసులను పూర్తిగా పరిష్కరించ వచ్చున్నారు. అందరికీ సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు 22 జిల్లాల్లో 17 శాఖలు వచ్చే మార్చి లోపు అన్ని కేసులకు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చూస్తామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు జవాబు దారి తనం పెంచడంలో అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులకు పలు ఆదేశాలిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల పూర్తి నిబంధనలను అనుసరిస్తూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. అంతకుముందు మిగతా పౌర సమాచార కమిషనర్లు సమాచార హక్కు చట్టంపై నియమ నిబంధనలను పౌర సమాచార అధికారులకు సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కోహెడ గురుకుల జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**జూలై 31న నిర్వహణ**



**కోహెడ, జూలై 29 (ప్రజా జ్యోతి)** కోహెడ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి గ్రూపుల (ఇంగ్లీష్ మీడియం)లో మిగిలిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సీట్ల భర్తీ కోసం జూలై 31వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ జి. వెంకటరాం రెడ్డి తెలిపారు. 2025 మార్చిలో పది తరగతి మొదటి అటెంప్ట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ 31వ తేదీ గురువారం ఉదయం హాజరుకావలసి ఉంటుంది. అదే రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి మెరిట్ ప్రాతిపదికన స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు.కావలసిన ధ్రువీకరణ పత్రాలు టెన్త్ క్లాస్ మెమో, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్, కుల, ఆదాయం, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, 3 సెట్ల జిరాక్స్ లతో హాజరు కావాలని తెలిపారు.

## కార్యాలయాలు తరలిపోతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారు...?

**మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్**



మెదక్ (ప్రజాజ్యోతి )మెదక్ పట్టణంలో విజయ పాల డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం సంగారెడ్డికి తరలిపోవడాన్ని, రామాయంపేట ఏడిఏ కార్యాలయం తరలిపోడాన్ని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం నాడు మెదక్ పట్టణంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ.ఆంజనేయులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కిరెడ్డి. కృష్ణారెడ్డి మాజీ మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మెదక్ విజయ పాల డిప్యూటీ కార్యాలయం,రామాయంపేట ఏడీఏ కార్యాలయం తరలిపోతుంటే స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. మెదక్ పట్టణంలో 49 సంవత్సరాలుగా పాడి రైతులకు సేవలందిస్తున్న విజయ పాల ఉత్పత్తి డిప్యూటీ కార్యాలయం సంగారెడ్డికి తరలిపోవడం అధికారుల నిర్లక్ష్యం, స్థానిక ఎమ్మెల్యే వైఫల్యంమే దీని వలన పాడి రైతులకు తీవ్ర అన్యాయం జరుపుతుందన్నారు.పాల పాడి పరిశ్రమకు మెదక్ పెట్టిన పేరు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోము బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ నుండి 18 కార్యాలు తరలిపోయారని అబద్ధపు ప్రచారం చేసి ఎన్నికల్లో గెలుపొంది ఎమ్మెల్యే అయినా రోహిత్ రావు ఇప్పుడు కార్యాలయాలు తరలి పోతుంటే ఏమి చేస్తున్నాడు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రామాయంపేట డివిజన్ కూడా నిలుపుకొని పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యే ఉన్నాడు అని అన్నారు. ప్రజా పాలన అంటే కార్యాలయాలు తరలిపోవడంమేన పాడి పరిశ్రమలకు మెదక్ పెట్టిన పేరు మెదక్లో పాల ఉత్పత్తి చాలా ఉంటుంది. రైతులకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.విజయ పాల ఉత్పత్తి డిప్యూటీ కార్యాలయం తరలిపోవడం వలన పాడి రైతులు తమ బిల్లుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఏదైనా సమస్య ఉన్న అధికారులకు చెప్పాలన్న సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తుంది. పాల ఉత్పత్తి కూడా గణనీయంగా సేకరణ కూడా తగ్గిపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కనీసం యూరియా కూడా దొరుకుతలేదు,పొద్దు పొద్దున వచ్చి లైన్లో చెప్పులు పెట్టుకుని యూరియా బస్తాల కోసం గంటల తరబడి రైతులు క్యూ లైన్ లో వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది. బిఆర్ఎస్ పాలనలో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం రైతులకు గోస తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైస్థానిక ఎమ్మెల్యే స్పందించి విజయ పాల ఉత్పత్తి డిప్యూటీ కార్యాలయాన్ని తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి. కృష్ణారెడ్డి,న్యాయవాది జీవన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్లు బిమరి.కిషోర్, ఆర్ కే శ్రీనివాస్, పట్టణ కో కన్వీనర్ లింగారెడ్డి, యువ నాయకులు కాసపురం కిరణ్,స్వామి నాయక్ తదితరులు ఉన్నారు

# పాఠశాల, వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ

**ఎంపీ రఘునందన్ రావు సహకారంతో 3.5 కోట్ల నిధులు మంజూరు**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎంపీ రఘునందన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం**

**భారతీయ జనతా పార్టీ నాయకులు**


నర్సాపూర్ (ప్రజాజ్యోతి) మండలంలోని నాగులపల్లి గ్రామంలో నూతన నిర్మాణానికి ప్రారంభమవుతున్న జిల్లా పరిషత్ పాఠశాల, గిరిజన విద్యార్థుల వసతి గృహ నిర్మాణానికి భాజపా నాయకులు మంగళవారం భూమి పూజ చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ మెదక్ పార్లమెంట్ పర్యటనలో భాగంగా, పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు విజ్ఞప్తి మేరకు అసెంబ్లీ నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామంలో "ధర్తీ ఆబా జాన్ జాతీయ గ్రామ ఉద్కర్ష అభియాన్" పథకం ద్వారా ఎంపీ రఘునందన్ రావు సహకారంతో పాఠశాల వసతి గృహ నిర్మాణానికి 3.5 కోట్ల నిధులు మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మరియు ఎంపీ రఘునందన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో భాజపా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపా గారి రమేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు, మాజీ కౌన్సిలర్ రాజేందర్,



సంఘసాని సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, మండల నాయకులు శ్యామ్ గౌడ్, నాగులపల్లి మాజీ సర్పంచ్ సేనాపతి, మాజీ వార్డ్ మెంబర్ మహేష్, జీవన్, లింగం, ఆంజనేయులు, సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, బూత్ అధ్యక్షులు సదానందం, శ్రీనివాస్, శ్రీకాంత్, నాగులపల్లి గ్రామ నాయకులు కొమురయ్య, శ్రీశైలం, మహమ్మద్, అలీ, జలీల్, దాసు,శివ, కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ్వంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా పెళ్లి రోజు వేడుకలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 29బీ** మెదక్ జిల్లా లోని మండల కేంద్రమైన శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా పెళ్లి రోజు వేడుకలు మంగళవారం నాడు వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి. ప్రజా నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్న స్రవంతి నవీన్ గుప్తాకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడానికి పలువురు ప్రముఖులు, నాయకులు, వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున శివ్వంపేటకు వచ్చి స్రవంతి నవీన్ గుప్తాను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. పిఎన్జి యువసేన సభ్యులు స్రవంతి నవీన్ గుప్తా ఇంటి ఆవరణలో టపాకాయలు కాలుస్తూ జై నవీన్ గుప్తా జై జై నవీన్ గుప్తా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన స్రవంతి నవీన్ గుప్తా అన్ని గ్రామాల ప్రజలకు సుపరిచితుడు కావడంతో అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు. తమకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా



ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వారాల గణేష్, బిస్కుందు అంజయ్య, బిజిలిపురం సత్తయ్య, సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్, కమలయ్య గారి వెంకటేష్, మల్లేష్, ఈసారపు రాజు గౌడ్, వజ్జ నాగేష్, నవాబు పేట అక్బర్, దావూద్. ఇసుగారి శ్రీనివాస్ పటేల్, దానబోయిన కృష్ణ, రత్నాపూర్ మహేష్, ప్రభు లింగం గౌడ్, ఈ సారపు రాజు గౌడ్ ఇసారపు శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, సోను, మహేష్ యాదవ్, కార్తిక్ యాదవ్, ఇసుగారి వర్ధన్, సరిగారి నారాయణ, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలోని అభివృద్ధి సాధ్యం

**దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడల రాములు**



**రాయపోల్ జూలై 29 ప్రజా జ్యోతి.** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు అన్నారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అనుసంధానం ప్రాంతీయ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద నియోజకవర్గానికి వంద కిలోమీటర్ల రోడ్లను మంజూరు చేసిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి నిధులు తానే మంజూరు చేయించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.గడిచిన పదేండ్లలో రోడ్ల మీద తట్టెడు మట్టి పోయండం చేతకాని బిఆర్ఎస్ నాయకులు నేడు మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు.నియోజకవర్గ అధివృద్ధి కొరకు నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.అబద్ధపు ప్రచారాల్లో బిఆర్ఎస్ నాయకులు గోబెల్స్ ను మించిపోయారని నియోజకవర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ఆయనతో పాటు మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస రావు,ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్ కుమార్,మాజీ సర్పంచులు భద్రయ్య,ఎర్రయ్య,శ్రీనివాస్ గౌడ్, బండి కృష్ణ, గొల్ల ఎల్లయ్య,పడాల సత్యపాల్ తదితరులున్నారు.

## భార్యను హేళన చేసి మాట్లాడినందుకు బండరాయితో కొట్టి చంపారు.


**సురేష్ ను చంపిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామ శివారులో ఈనెల 22న హత్యకు గురైన దొబ్బకుండకు తాండకు చెందిన మెగా సురేష్ హత్య కేసు పోలీసులు చేదించారు. సంగారెడ్డి ఎస్పీ,డిఎస్పీల ఆధ్వర్యంలో నిందితులను పట్టుకున్నారు. ఈ హత్యను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తలపై కొట్టి చంపినట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుకొని విచారణ చేపట్టారు. ఎస్సై సోమేశ్వరి కథనం ప్రకారం సదాశివపేట్ రూరల్ సీఐ సుమన్ కుమార్ కొండాపూర్ ఎస్సై కే సోమేశ్వరి ఆధ్వర్యంలో కేసును పూర్వపరాలు పరిశీలించి హత్యకు గల కారణాలను పరిశీలించి కేసును చేదించారు సంగారెడ్డి జిల్లా కొండాపూర్ చెందిన నాయికోటి ఇక్బాల్ కూనం రమేష్ ఆంజనేయులను లను అరెస్ట్ చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ నాగేశ్వరరావు తెలిపారు ఇక్బాల్ భార్య గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయినందున ఆయన ముందు రమేష్ నీకు చేతకాకనే నీ భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని హేళనగా మాట్లాడటం వల్లే వారిద్దరి మధ్య గొడవ జరిగి మాట మాట పెరిగి ఇక్బాల్ అనే వ్యక్తి రాయితో తలపై కొట్టడంతో భారీ గాయమై హత్యకు దారి తీసిందన్నారు రమేష్ ను రాయితో కొట్టడం వల్ల తలపలిగి ముందు భాగం పడడం వల్ల శ్వాస ఆడగా అక్కడికక్కడే మరణించినట్లు ఎస్సై సోమేశ్వరి తెలిపారు.ఈ హత్యను చేదించిన పోలీసులను సంగారెడ్డి జిల్లా ఎస్పీ,డిఎస్పి అభినందించారని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో నిర్లక్ష్యం?





**నంగునూరు( ప్రజా జ్యోతి )** ఇందిరమ్మ కమిటీ నిర్లక్ష్యము అధికారుల పొరపాటు జరిగిందో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఎలాంటి భూమి లేనటువంటి అత్యంత నిరుపేదలైనటువంటి చెక్కలక్ష్మి, బసవరాజు సత్తయ్య, లకు అర్హుల జాబితాలో ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం బాధాకరం. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టినటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదల అందక నీరు గారిపోతుంది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. నిరుపేదలైనటువంటి బాధితులు చెక్కలక్ష్మి ,బసవరాజ్ సత్తయ్య మాట్లాడుతూ మాకు ఎలాంటి భూమి లేదు , గ్రామ నాయకులు మీకు ఇల్లు వస్తుందని , పాత ఇల్లు చదును చేసుకోవాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు అన్నారు. తీరా అర్హుల జాబితా వచ్చేసరికి ఇందిరమ్మ అర్హుల జాబితాలో మా పేరు లేదు. ఇందిరమ్మ కమిటీ సభ్యులను ప్రశ్నించగా పైన అధికారుల , నాయకుల వల్ల లిస్టులో పేరు మిస్సయిందని అంటు దాటవేస్తున్నారు. మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ ,జిల్లా కలెక్టర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు చొరవ తీసుకొని సర్వే నిర్వహించి నిరుపేదలైన ఇందిరమ్మ ఇప్పించాలని వేడుకుంటున్నారు

# ప్రకటించారు....! పదవిని ఇవ్వడం విస్మరించారు

-తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ కుటుంబాన్ని అగౌరవపరిచిన ప్రభుత్వం

-శ్వేత ఐలమ్మకు మహిళ కమిషన్ సభ్యురాలుగా బాధ్యతలు అప్పగించాలి

-గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల ఎల్లేష్



**జగదేవపూర్: జూలై 29(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించడమే కాకుండా వారిని సమాజంలో అగౌరవ పరిచే విధంగా వ్యవహరిస్తుందని గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం సాయుధ పోరాటం జరిపి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన చాకలి ఐలమ్మ ను కాంగ్రెస్ ప్రభుత్వం అగౌరపరిచిందని విమర్శించారు. గత పది నెలల క్రితం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతి కళామందిరం వేదిక సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చాకలి ఐలమ్మ ముని మనవరాలు శ్వేత ఐలమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలుగా పదవిని ఇస్తున్నట్లు ప్రకటించారని పేర్కొన్నారు. అయితే పదవిని ప్రకటించి 10 నెలలు గడుస్తున్నప్పటికీ దానికి సంబంధించిన జీవోను ఇవ్వడం విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు సముచితమైన స్థానాన్ని ఇచ్చి సత్కరించుకుంటామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు ‘ రేవు దాటిన తర్వాత తెప్ప తగిలేసిన ‘ విధంగా ఉందని మండిపడ్డారు. కాగా రజక జాతి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్న షాద్ నగర్ ఎమ్మెల్యే ఇప్పటివరకు రజకులకు అమలు చేసిన పథకాలు ఏమిటో చెప్పాలని సవాల్ చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అవగతమవుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్వేత ఐలమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలుగా పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించి రజకుల సంక్షేమానికి పాటుపడాలని ఆయన కోరారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

గత ప్రభుత్వం 10 సంవత్సరాలనుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు

మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి జి.వివేక్ వెంకటస్వామి



**నంగునూరు( ప్రజా జ్యోతి)** రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం డిసెంబర్ వరకు సుమారు 1 లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మెదక్ జిల్లా ఇంచార్జి జిల్లా ఇంచార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మిగతా 1 లక్షా ఉద్యోగాలను రానున్న 3 సంవత్సరాలలో భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.మంగళవారం నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో గల శ్రేష్ఠ ఫంక్షన్ హాల్ లో నంగునూరు మండలానికి చెందిన 1373 మంది లబ్ధిదారులకు జిల్లా ఇంచార్జి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని,పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.పేద ప్రజలు కోవిడ్ టైమ్ లో సొంత పైసలు, పుస్తెలు తాకట్టు పెట్టి వైద్యం చేయించుకున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ప్రభుత్వం 2 లక్షల రూపాయల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సేవలకు అందించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 10 లక్షల రూపాయల వరకు పెంచి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు.వీటితో పాటు అత్యవసర వైద్య సేవలకు 5 లక్షల రూపాయల వరకు ఎల్వోసీ ఇస్తున్నామని చెప్పారు.ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి సంవత్సరం కాలంగా 900 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇచ్చామన్నారు.పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలని 10,000 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.జిల్లాలోని ఏ స్కూల్లో నైనా ఇబ్బందులుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురండి సరి చేస్తామన్నారు.సిద్దిపేట ప్రాంతంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం.గత పది ఏండ్లుగా డబుల్ బెడ్ రూం ఎవరికీ ఇవ్వలేదని, కానీ ఈ ప్రభుత్వం అర్హత ఉన్న అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తుందని తెలిపారు. 3500 ఇండ్లను సిద్దిపేట నియోజకవర్గానికి ఇచ్చామని, జిల్లాలో మొత్తం 10 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని చెప్పారు.200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు వడ్డీలేని రుణాలు, సొలార్ యూనిట్లు, ఫ్రీ బస్ రవాణా, మహిళా సంఘాలకు బస్, ఇందిరమ్మ క్యాంటీన్లను ఆర్థికంగా ఎదిగేందుకు అందిస్తున్నామని తెలిపారు.26 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను జిల్లాకు అందించామని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 9 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ లో పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని,సన్న రకాలకు 500 బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సాహి స్తుందని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల ఎదురు చూపుల అనంతరం ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని చెప్పారు.కొత్త రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డులలో కొత్తగా లబ్ధిదారులను చేర్చడంతో 1 లక్షా 56 వేల మంది మండలంలో 7172 మంది లబ్ధిదారులు 6 కేజీలా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డీఎం సివిల్ సప్లై ఫహీం, డీపీఓ దేవికి దేవి, తహసీల్దార్ జి.సరిత, సోసైటీ చైర్మన్ లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, సిద్దిపేట నియోజవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, దేవులపల్లి యాదగిరి, తప్పెట శంకర్, ముత్యాల యాదగిరి కొమ్మూరి రాజిరెడ్డి సందబోయిన తిరుపతి పాల్గొన్నారు

# జోరుగా వరి నాట్లు

## వరి సాగు పై ఆశలు



**జగదేవపూర్: జూలై 29(ప్రజాజ్యోతి)** వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురవడం వల్ల జిల్లాలో వరి నాట్లు ఊపందుకున్నాయి. గత నెలలో వర్షాలు లేకపోవడంతో రైతులు వరి నాటు కోసం తూకం పోసి వరి వేయాలా వద్దా అనే అయోమయంతో ఆకాశం వైపు చినుకు కోసం ఎదురుచూసారు. ఈ నేపథ్యంలో వరుణుడు కరుణించడంతో రైతులు తమ పొలాలను దున్ని వరి సాగుకు సిద్దం చేశారు. బోరు బావుల రైతులు వరి సాగు పనులు ముమ్మరంగా సాగుతుండగా, ఆయకట్టు రైతులు మాత్రం వరి సాగు పనులు కొంత ఆలస్యం అవుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు భారీ వర్షాలు లేకపోవడంతో గ్రామాల్లో చెరువు కుంటలోకి నీరు రాలేదు. కొద్దిపాటి వర్షం నీరు రావడం వల్ల రైతులు వరి సాగుపై ఆశలు పెంచుకుని ఆయకట్టు రైతులు భూములను వరి నాటుకు సిద్దం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాలో ఇప్పటి వరకు లక్ష ఆరవై వేలకు పైగా వరి సాగు అయిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రస్తుతం వర్షాలకు యాభై శాతం వరి సాగు అయిందని, ఆగష్టులో మరింత సాగు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న పంటలకు జీవం....వారం రోజులుగా వర్షాలు కురవడం వల్ల పత్తి, మొక్కజొన్న పంటలకు జీవం పోసి నట్లు అయింది. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో సుమారు రెండు లక్షల వరకు పత్తి సాగు అయింది. మొక్కజొన్న డెభై వేల ఎకరాలలో సాగు అయింది. జూన్, జులై రెండు వారాలు దాటిన వర్షాలు లేకపోవడంతో పత్తి, మొక్కజొన్న పంటలు ఆరిపోయో దశకు చేరుకున్నాయి. పంటల రక్షణకు రైతులు వివిధ రకాలుగా భగిరథ ప్రయత్నాలు చేశారు ఈ క్రమంలో వర్షం పడడం వల్ల రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. యూరియా, 20:20 ఎరువులు వేస్తూ పంట ఎదుగుదలకు వివిధ రకాల మందులను పిచికారీ చేస్తున్నారు.

## ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ

### మాజీ మంత్రి, తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్ :** ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలుపై తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన బీసీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూ వస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున త్వరలోనే బీసీ ప్రతినిధుల బృందం రాష్ట్రపతిని కలవనుందని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. పారదర్శకత లేకుండా కులగణన జరిపి, హడావుడిగా అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లును పెట్టిందన్నారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగానే ఆర్డినెన్స్ తీసుకొస్తామనడం రాజ్యాంగ విరుద్ధం.